# దానవికం

పేదరాశి పెద్దమ్మ పిండార బోసింది. అరబ్బీ ఎడారులలో బిడారులు గుడారాలు వేసుకొని, అతి తెల్లని శీత కొబ్బరి వతు వెన్నెలని సకలేంద్రియాలతో తాగుతున్నట్టు ఈ కలకలాడుతున్న కార్తీకపున్నమిని చూడగానే పొడుగైన భావం కలుగుతుంది. టెక్సాసులో నిశి - రాత్రి వేళ గోపాలురు గుర్రాలను చెట్లకు కట్టి నెగడిముందు తీరి కూర్చొని మునివేళ్ళతో నిశ్శబ్దాన్ని సవరించుతున్నట్టు, మృధు మమురంగా ఏల పాటలు పాడుతున్నట్లు ఈ పచ్చి వెన్నెలలో నిద్రలాంటి పాశిక నిలువుల ఆలోచన క్రమ్ముకుంటుంది. మల్లెపూవుల లెంపకాయలు కొట్టే పరిమళం వాతావరణం నిండా అలముకోగా - కీచురాళ్ళూ, వాచ్‌మెన్లూ విశ్రాంతి తీసుకోగా - పరమతీపి కలలదాడి మెదడును చుట్టబెట్టడానికి అవకాశం ఉంది.

అలాగ వాలు కుర్చీలో ఇంత వెన్నెల సంపదనీ వృథా పోనిచ్చి, నీళ్ళు నములుతూ వెన్ను వాల్చడం పెద్ద మనిషి తరహా కాదని లేవగొట్టి భుజంమీద తువ్వాలు, కాళ్ళకి స్లిప్పర్లు అందిచిం సాగనంపే సాహసం, కడియాల చిరుచప్పుడుతో ప్రశ్నించగానే ఎంతవాడైనా పర్సు వెతుక్కోక తప్పదు. పర్సులో కల్పవృక్షం ఉంటే మరి చెప్పక్కర్లేదు. కథ ఆ - కాసింత సంబడంతో కంచికి ఫస్టుకాసు టిక్కెట్టు కొనుక్కొని వెళ్ళిపోతుంది.

జేబుకీ, పర్సుకీ చిల్లులున్న అస్మదాదులకి అందు బాటులోనున్న ఆ అదృష్టం అంతా, ఇంత వెన్నెల కాయ గానే ఎవరెస్టు శిఖరాలు అయిపోతాయి.

ఈ మృతనష్టపు చాతకాలకే ఊహుషారు పుట్టగాలేన్ది క్రొక్కా-రులున్న బుష్‌కోట్లకు పడగెత్తిన కోరమీసాలు సముద్రపొద్దున ఇసుకలో ఆప-సోపాలు పడవా! ఉన్నంత లోనే ఊర్వశినో, మేనకనో తలచుకొని ఉబలాట పడడం, ఊహాతోటే ఊరంతస్వర్గాన్ని కట్టుకోడం అస్మదాదులకి తప్పని పనిఅయి స్లిప్పర్లు విసిరికొట్టి, తువ్వాలు తలకుచుట్టి, వెన్నెల పన్నెలని మనసారా శపించుకొని సాహసానికి చాపచూ పెట్టి బబ్బోబడం సర్వసాధారణమైన విషయం. అయితే ఈకా ర్తిక పున్నమినాడు సంకురమయ్య అస్మదాదులమీదనే నడవడంవల్ల అంతపని జరగలేదు. అందుకే ఇంత చెప్ప రావడం! అవధరించండి.

కథాకాలంనాటికి రాజలింగం పదిసూది మందుల-పాతిక మోతాదులు సల్ఫనమైదు బిళ్ళలు-పుచ్చు కొన్న క్రొంగొత్త కుర్రకారు బుర్ర-వంతుడు, ఈ భోగట్టాకథకి పల్లవి అనుకోండి. ఇక ఈ కార్తికపున్నమినాడు ఒకానొకప్రఖ్యాత గాయని ఆ సాయంత్రం చల్లనిగాలిలో యమునా తటిలో రాధామాధావప్రణయాన్ని జాను తెలుగులో తెగ-పాడి అస్మదాదులకోర్కెలు సానబట్టింది. రాజలింగం జ్ఞాపకం వచ్చినంతవరకు క్షేత్రయ్యనీ ముఖ్యంగా సారంగపాణినీ తలలో కూడబలుక్కొని రాత్రి పదకొండు కాగానే దిగ్గునలేచిన పెద్ద

మనిషి. ఈవిషయం కథకి అనుపల్లవి. ఇంతవరకూ ఇబ్బంది లేదు.

పల్లవి అనుపల్లవుల హోరుకి అస్మదాదులలో ప్రతి - ఒక్కడూ దారుకావనవాసి అన్నమాట పచ్చి సత్యం. పస్సులుపట్టి కూర్చోబెడితే కిక్కురుమనకుండా సాగోరిన మాట బాధాకరమైన శుద్ధ నిజం. రాజలింగాన్ని లేవగొట్టిన సాహసం చల్లారి పోలేదు. అది అసూయాకరం.

ఈ రోజుల్లో సంజపడగానే రెండుబారుల మల్లెదండలూ, గోపురమంత మిఠాయిపొట్లం పట్టుకొని అల దానికోసం బయలుదేరడం నవాయితీ కాదు దూరప్రయాణాలకి రెండెడ్ల ఆ బండి పూయించుకొనడం, ప్రత్యేకంగా అశ్వశకటం పురమాయించడం ఆరోజుల అదృష్టమే బస్సులో కూర్చొని దిగిపోవడం, నూతిలో ఈత కొట్టడం, రాజకీయోపన్యాసం విని లేవడం - ఇదీ వరస.

అందుకే ఎలా లేచినా తప్పుపట్టడం అన్నది తుప్పుపట్టింది. ఉన్నట్టుండి ఉబలాటపడితే ఉడిగేదేమిటి? అస్మదాదులం ఎవరి పెరళ్ళలో వాళ్ళం ఎందుకొచ్చిన సాహసం అని కళ్ళు మూసుకొని కాళ్ళు ముడుచుకొని కప్పుకొన్న వేళలో రాజలింగం వీధినిపడ్డాడు.

మాలో దురదృష్టవంతులు ఈపాటికి ఏంబావుకుంటున్నారో అన్న ఈర్ష్య కాళ్ళకి బలంతెస్తే అట్నుంచి నరుక్కొద్దాం అని అతగాడు అనుకొని ఉండవచ్చు. దీపం ఘనంచేసి రేపొద్దున్న కాఫీలోకి పంచదార లేదు-అని ఓ మూలనుంచి సణుగుతే ఈ అక్కుపక్షిగాళ్ళు అనుభవించేదేమిటి?— అని

ఆలోచిస్తే అంత అసూయా అలలాగ విరిగిపోయేదే. అను పల్లవి బలంగా ఈదరగాలిగా వీస్తే ఇక ఆలోచనకి అవకాశం ఏదీ?

రోడ్డువార మన్ను కరచుకొని పడుకొన్న ఒక ఊరి కుక్క రాజలింగం అడుగుల చప్పుడు లేకపోయినా చిరు మొరుగు మొరిగింది. రాజలింగం విని ఓపికతో ఆగి నిల్చొని సిగరెట్టు ముట్టించినవాడు అలాగ నిలబడిపోయేడు.

పేదరాశిపెదమ్మ ఒంటి స్తంభం మేడలో విధిని విభుణ్ణి కలిపి నోటినిండా తిట్టుకునే రాచచిన్నదాని కథ చెబుతున్నది.

రాజలింగం ఊ కొట్టి ఉలిక్కిపడ్డాడు.

'ఏంకథ' అని కుక్క సతాయించింది. పల్లవి పల్లవించి రాజలింగంకథ కడతేరా చెప్పుకొన్నాడు కుక్క దారితీసింది. ధుప్పటి మడతలాంటి వెన్నెల చూస్తూ ఆదమరచిన అస్మదాదులు చలిగాలికి తేరుకుంటున్నారు.

అంతలోనే మీదటికి చూసుకొందాం మరోమనిషి నిమిత్తం రేషనుకి అర్జీ పెట్టుకోడం మూడేళ్ళ తరువాత మాట కదా అని అన్నంతపని అయిపోయిం దనిపించుకొంటున్నాం. వరండాలమీద పక్కబట్టలు గదుల్లోకి నడిపించి మరపునిద్రలోకి మళ్ళుతున్నాం.

రాజలింగం ఇంతరాత్రిలోనూ బిక్కుబిక్కుమంటూ బాడుగగదిలో నిద్రపట్టక, చీకటిలో లెక్కపెట్టడానికి కూడా దూలాలూ, వాసాలూ కనబడక ఇటూఅటూ దొర్లడం ఏమంత సబుబు. కుక్క టీదుకాణందగ్గరకి దారితీసింది.

దుకాణదారుడుకూడా కునికిపాట్లు పడుతున్నాడు. రాజలింగం అల్లంతదూరంలోనే ఆగిపోయాడు.

తరవాత కథ నిద్రలో పాడు కల. ప్రపంచం జ్ఞాపకం పెట్టుకోవలసిన సంగతి కాదు. తొలికోడికూసేవేళకు రాజలింగం చెమటోడ్చి చెక్కులు తడుముకొన్నాడు. ఎదురింటి పెద్దింటి గడప తనకుంకాన్ని తడిమి చూసుకొంది. ఎంత రాక్షసం! ఆర్నెల్లతరవాత రాజలింగం ఊరుమార్చేడు. సర్కారు వారి వైద్యశాలలో ఒక ఆడప్రాణం తీసుకొని చచ్చింది.

ఇంతే సంగతులు. పెద్దలు చిత్తగించితే మరి నాలుగు సంగతులు మనవిచేసుకోవాలి. రాజలింగం కాకపోతే మరెవడైనా ఆ హత్యకు కారణం అయిఉండేవాడు. ఊరికుక్క అంట్లు తోముకోడంవల్ల రెండుపూటలా తిండి, అర్ధరాత్రివేళ టీ ఆర్జించుకోలేదు. ఎదురింటిగడపకి ఊళ్ళో పండుగా పబ్బం అయినప్పుడు కుంకంపెట్టకపోతే కథకి కాళ్ళూ, చేతులూ ఉండకపోను. పదిమంది పర్సులూ బక్కచిక్కకపోతే బాధే లేకపోవును. ఏడాది తిరిగొచ్చింది, ఇంకో రెడ్డొచ్చేడు. మళ్ళా పేదరాశి పెద్దమ్మ పిండార బోసింది.